# సీబీఎస్ఈ ఫలితాలలో ఎస్ఎస్ఆర్ ప్రతిభ

ఈ సందర్భంగా చైర్మన్, జజుూ, డైరెక్టర్, ప్రిన్సిపల్ విద్యార్థులను అభినందించి, వారి ప్రతిభను ప్రశంసించారు. రయాన్ మహ్మద్ అన్సార్ – 461/500, ఖవైష్ శర్మ – 446/500, తనయ నలే – 444/500, ఆకారం విహాన్ – 444/500, భవాని నందిత – 441/500, గజాలే చరణ్ – 440/500, బస్వచేతన్ జుబ్రే – 439/500, చందా హర్షిత్




– 437/500, మెడికొండ సలోమి – 436/500, సుబియా ఇరామ్ – 433/500, జరుపుల కార్తికేయ పావర్ – 422/500 మార్కులు సాధించినట్లు వారు తెలిపారు. ఇంతటి అద్భుత విజయాన్ని సాధించిన విద్యార్థులందరికి అభినందనలు తెలుపుతూ, వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ప్రిన్సిపాల్ కోరారు.

# మీ సేవా కేంద్రాలు దళారులకు అడ్డాలు?

హైదరాబాద్, బతుకమ్మ:తెలంగాణ వ్యాప్తంగా మీ సేవా కేంద్రాలు దళారుల అడ్డాలుగా మారాయి. అదనంగా ప్రభుత్వం నిర్దేశించిన రుసుము కంటే ఎక్కువ సోమ్ము వసూళ్లు జరుగుతుంది. మీ సేవ కేంద్రాలు కోందరు అనాధికార వ్యక్తుల చేతిలో నడుస్తున్నాయి. చాల మీ సేవా కేంద్రాలలో నోటరిలు, అటెస్ట్ చేయబడిన బాండ్ పేపర్లు, సర్టిఫీకేట్ లు గుర్తించబడ్డాయి. రికార్డులు లేకుండా బాండ్ పేపర్ల వీక్రయం జరగుతుంది. ఓక మీ సేవా కేంద్రం సర్టిఫీకేట్లు మరో మీ సేవా కేంద్రాలలో జరుగుతున్నాయి. రెవిన్యూ అధికారులు జారీ చేసిన సర్టిఫీకేట్లు దరాఖాస్తు దారులకు ఇవ్వకుండా దాచి పెట్టి ఉంచారు అని ఎసిబి అకస్మీక తనిఖీలలో గుర్తించింది. దాని ప్రకారం వారిపై చర్యలు తీసుకోవాలని సిపారసు చేసింది...

తెలంగాణ వ్యాప్తంగా 13 జిల్లాలో అవినీతి నిరోదక శాఖ మీ సేవా కేంద్రాలపై అకస్మీక దాడులతో హడలేత్తించింది. బుదవారం రాష్ట్రవ్యాప్తంగా 13 కేంద్రాలలో తనీఖీలను నిర్వహించిన వివరాలను ఎసిబి జాయింట్ డైరెక్టర్ పత్రిక ప్రకటన విడుధల చేశారు. అంబర్ పేట్ ( హైద్రాబాద్), ఖైరతాబాద్, అల్వాల్, మల్లేపల్లి, తార్నాక సర్కిల్, సరూర్ నగర్( హైద్రబాద్) లతో పాటు మంచిర్యాల, ఖమ్మం, మహ భూబ్ నగర్, సంగారెడ్డి, నిజామాబాద్, వరంగల్, సూర్యాపేట జిల్లా కేంద్రాలలో తనిఖీలు జరిపిన విషయం తెలిసిందే. ఆల్వాల్ లోని ప్రభుత్వ మీ సేవా కేంద్రంలో అటెస్ట్ చేసిన ఖాళీ క్యాస్ట్ సర్టిపికేట్లు, ఓబిసీ, అపిడవిట్ లు, క్రిమిలేయర్, ఖాళీగా ఉన్న నోటరి స్టాంప్ పేపర్లు గుర్తించారు. వాటి ద్వార ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సర్టిపీకేట్ల జారీ విషయంను గుర్తించి ఆల్వాల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా క్రిమినల్ కేసును నమోదు చేశారు. చాల మీ సేవా కేంద్రాలలో అనాధికార యూపిఏ చెల్లింపులను గుర్తించారు. వాట్సప్ ల ద్వార దళారులు, మీ సేవా కేంద్రాల నిర్వహకుల మద్య జరిగిన చాటింగ్ ను సీజ్ చేశారు. రంగారెడ్డి జిల్లా సరుర్ నగర్ తిరుమల మీ సేవా కేంద్రంలో సంతాకాలు చేయని నోటరిలు, అటెస్టు చేయబడిన నాన్ జ్యూడిషియల్ బాండ్ పేపర్స్, అటెస్ట్ చేయబడిన ఖాళీ ఆదాయ ధ్రువికరణ పత్రాలు స్వాధినం చేసుకున్నారు. చాల మీ సేవా కేంద్రాలలో ప్రభుత్వం నిర్దేశించిన రూసుము కంటే అధనంగా వసూళ్లు చేస్తున్నట్లు గుర్తించారు. ఖమ్మం మీ సేవా కేంద్రంలో ఆనాధిర వ్యక్తులు మీ సేవా కేంద్రం నిర్వహిస్తు,



సంతాకాలు చేస్తు సర్టిఫీకేట్లు జారీ చేస్తున్నట్టు తనిఖీలలో తెలింది. తార్నకలోని శ్రీ సాయి కమ్యూనికేషన్ కేంద్రంలో అనాధికారికంగా వసూళ్లు, నోటరి పేరిట జరుగుతున్నట్లు తెల్చారు. సంగారెడ్డి జిల్లా పరిషత్ వద్ద ఉన్న సంగమేశ్వర కమ్యూనికేషన్ లో రిజిస్టర్ స్టాంప్ పేపర్ ల విక్రయాలు అనాధికారికంగా ఎలాంటి రికార్డులు లేకుండా జరుగుతున్నట్లు గుర్తించారు. సూర్యపేట మున్సిపల్ కాంప్లెక్స్ లోని శ్రీసాయి వాసవి కంప్యూటర్ లో బాండ్ ల జారీ, సర్టిపికేట్లను జారీ చేయకుండా నిల్వ ఉంచినట్లు తనిఖీలలో తెలింది.

# తెయూలో ఖద్దర్ చెప్పిన వారికే ఫైనల్

నిజామాబాద్, బతుకమ్మ:తెలంగాణ విశ్వవిద్యాలయంలో ద్వితీయ శ్రేణి పాలక మండలి సభ్యులను నియమిస్తు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గురువారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హోదాలో డా. యోగితా రాణా 9 మంది సభ్యులతో కుడిన వారిని నియమాకపు అదేశాలు జారీ చేశారు. తెలంగాణ విశ్వవిద్యాలయంకు సంబంధించి ఇద్ధరు ప్రోపేసర్ లు నియమాకం అయ్యారు. అందులో ఒక్కరు మేయిన్ క్యాంపస్ కాగా, మరోకరు సౌత్ క్యాంపస్ ల నుంచి నామినేటేడ్ చేశారు. అయితే మిగిలిన 7 సభ్యులను అధికార పార్టీ నేతల సిపారసుల మేరకు నియమించారు అనే చర్చ జరుగుతుంది. తెలంగాణ విశ్వ విద్యాలయం ఎర్పాటు నుంచి పాలక మండలి నియమాకంలో అధికార పార్టి ముద్ర స్పష్టంగా కనపడుతోంది. ఈసారి చేయిగుర్తు పార్టీకి చెందిన పెద్ధల సిపారసులను పరిగణలోకి తీసుకుని పాలక మండలి సభ్యులను నియమించారు. గత ప్రభుత్వం హాయంలో నియమితమైన పాలకవర్గం పధవి కాలం ముగిసిన దానిని పోడిగిస్తు కాలం వేల్లదిశారు. ఇటివల ప్రభుత్వం నామినేటేడ్ పోస్టుల భర్తి చేపట్టగా ఉమ్మడి జిల్లాలో దాదాపు దాని కోటా పూర్తయింది. ఇక మిగిలింది తెలంగాణ విశ్వ విద్యాలయం పాలక మండలి ఓక్కటే మిగిలి ఉండగా ఇటివల రాష్ట్ర ప్రభుత్వ సమీక్షలో గ్రీన్ సిగ్నల్ రావడంతో ఈ మేరకు ఇందూర్ కు చెందిన నేతల సిపారసుల మేరకు నియమాకాలు జరుపుతు ఉత్తర్వులు జారీ అయ్యాయి. అందులో ఓ ఎమ్మెల్యే అల్లుడితో పాటు, ఒక లీడర్ వ్యక్తిగత సహాయకుడిని కార్యవర్గ సభ్యుడిగా నామినేట్ చేశారు. మరో ప్రజా ప్రతినిధి సోంత కళాశాల ప్రిన్సిపాల్ ను నియమించడం విశేషం. మరో సీనియర్ నేత సిపారసు మేరకు ముగ్గురి నియామాకం జరిగినట్లు అధికార పార్టీలో చెబుతున్నారు. రాజకీయ నాయకులతో అంటకాగి, వారికి అడుగులకు మడుగులు ఒత్తిన వారిని నియమిస్తే తెలంగాణ విశ్వవిద్యాలయం గత పాలక మండలిలో జరిగిన పలు నియమాకాలు, కోనుగోళ్లు రచ్చ కెక్కాయి.గతంలో పనిచేసిన విసీ అధికార పార్టి సిపారసు మేరకు పోస్టింగ్ కు కోట్ల రూపాయలు ఖర్చు చేశానని రికవరి యావలో పడి ఎసిబికి చిక్కి యూనివర్సిటి పరువును గంగాలో కలిపారు. ఇక కిలకమైన రిజిస్ట్రార్ పధవిని రెగ్యూలర్ గా నియమాకం చేయకపోవడం వివాధస్పధమైన విషయం తెలిసిందే. ఇతర యూనివర్సిటిల నుంచి సినియర్ లను నియమాకం జరుగకుండా జరుగుతున్న పరిణామాలు విశ్వ విద్యాలయం పరువును బజారుకిడ్చాయి. తెలంగాణ పేరుతో ఉమ్మడి రాష్ట్రంలో ఎర్పడిన యూనివర్సిటిని డేవలప్ చేయాల్సిన అధికారులు కోట్ల రూపాయాల విశ్వ విద్యాలయం భూమి అన్యాక్రాంతం అవుతుంటే న్యాయపరంగా పోరాటంలో వెనుకడుగులు వేయడం కుడా వివాధస్పధమైంది. తెలంగాణ విశ్వ విద్యాలయంలో ఈ విద్యా సంవత్సరం నుంచి ఇంజనీరింగ్ కోర్సుల ప్రారంభం తో పాటు కోత్త భవనాల నిర్మాణం, పరిధి విస్థరణ లాంటి కీలక పనులు జరుగుతున్న క్రమంలో పాలక మండలి నియామాకం శుభ పరిణామామే. అయితే అందులోని పాలక సభ్యులు అధికార పార్టి పెద్ధల సిపారసుల మేరకు జరుగడంతో వారి ద్వార విశ్వవిద్యాలయం డేవలప్ పై ఎలాంటి ప్రభావం చూపుతుంది అనే చర్చ జరుగుతుంది.

# తెలంగాణ సాధన కోసం జరిగిన పోరాటాన్నికించపరుస్తావా

**ప్రజల ఆకాంక్షలంటే అంత చులకనా తేజస్వీ సూర్య**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**



హైదరాబాద్, బతుకమ్మ :తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ఇండియా, పాకిస్థాన్ విభజనతో పోల్చిన బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య పై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల 6 దశాబ్దాల ఆకాంక్ష అంటే అంత చులకన అయ్యిందా అంటూ మండిపడ్డారు. తేజస్వీ సూర్య ఎంత ధైర్యం ఉంటే తెలంగాణ పోరాటాన్ని అవమానపరిచేలా మాట్లాడతావంటూ హెచ్చరించారు. తేజస్వీ వ్యాఖ్యలు తెలంగాణ ప్రజలను తీవ్రంగా అవమానించేలా ఉన్నాయని విమర్శించారు. 6 దశాబ్దాల పాటు ఎదుర్కొన్న వివక్షకు వ్యతిరేకంగా ఇక్కడి ప్రజలు చేసిన పోరాటాన్ని తక్కువ చేసి మాట్లాడతవా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమాన్నే కాకుండా తెలంగాణ సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరులను కూడా తేజస్వీ అవమానించారని చెప్పారు. తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని కించపరిచేలా ఎవరు మాట్లాడిన సరే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

**బీజేపీ ఎంపీలు స్పందించాలి**

తెలంగాణ ఉద్యమాన్ని కించపరిచేలా మాట్లాడిన తేజస్వీ వ్యాఖ్యలపై తెలంగాణ బీజేపీ ఎంపీలు స్పందించాలని కవిత డిమాండ్ చేశారు. ఈ వ్యాఖ్యలు తెలంగాణ సమాజానికి జరిగిన అవమానమని అన్నారు. ఈ వ్యాఖ్యలను మీరు




సమర్ధిస్తారా అంటూ వారిని ప్రశ్నించారు. వెంటనే ఈ వ్యాఖ్యలను ఖండించి తేజస్వీ సూర్యతో క్షమాపణలు చెప్పించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఈ ప్రాంత ఎంపీలుగా కొనసాగే అర్హత మీకు లేదంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడే సత్తా లేకపోతే పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయం పాలక మండలి నియమాకం

యూనివర్సిటి పరిధిలోని వాణిజ్య, వ్యాపార, వ్యవసాయ, విద్యవేత్తలతో పాటు సామాజీక రంగాలలో నిష్ణాతుల కేటగిరిలో కాకతీయ విద్యసంస్థల డైరెక్టర్ చెరుకూరి రజనీకాంత్, మహ్మద్ ఘాజీ (జర్నలిస్ట్), డా. ఎస్ జయంత్, న్యాయవాది అల్లే లావణ్య లను నియమించారు.

**రజనీకాంత్‌కు పాలకమండలి సభ్యుడిగా నియామకం పట్ల హర్షం**

తెలంగాణ యునివర్సీటీ పాలకమండలి సభ్యుడిగా కాకతీయ విద్యాసంస్థల డైరక్టర్ సిహెచ్ రజనీకాంత్ నియామకం పట్ల హర్షం వ్యక్తం అవుతుంది. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రగతి నగర్ లో దశాబ్దాల క్రితం కాకతీయ విద్యా సంస్థలను ఏర్పాటు చేసి ఎంతో మంది విద్యార్థులను విద్యా వంతులుగా తీర్చిదిద్దారు. ఎల్ కేజీ నుంచి మొదలుకుని ఇంజనీరింగ్ విద్య వరకు విద్యా బోధన అందిస్తూ నిజామాబాద్ జిల్లాతో పాటు పొరుగు జిల్లాలైన ఆదిలాబాద్, నిర్మల్, జగిత్యాల్, కామారెడ్డి జిల్లాలకు చెందిన విద్యా ర్థులకు మెరుగైన విద్యను అందిస్తూ విద్యావేత్త గా ఎదిగారు. ప్రస్తుతం నిజామాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ సభ్యులుగా ఉన్న రజనీ కాంత్ ను టీయు పాలక మండలి సభ్యుడిగా నియామకం పట్ల హర్షం వ్యక్తం అవు తుంది. గతంలో రాజకీయ పార్టీలు రజనీకాంత్ ను రాజకీయాల్లోకి రావా ల్సిందిగా సేవ చేయాల్సిందిగా కోరినా తాను విద్యా వేత్తగానే అంకి తమవుతానని దానినే ఆచరిస్తున్నారు.తె యు పాలక మండలి సభ్యుడిగా రజనీకాంత్ నియామకం పట్ల జిల్లా కు చెందిన రాజకీయ నేతలు, ప్రముఖులు, విద్యావంతులు, ఆయనకు శుబాకాంక్షలు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.


## బిజెపి ఎంపీ తేజస్వి సూర్యతో పాటు బిజెపి పార్టీ కూడా బేషరతుగా క్షమాపణ చెప్పాలి

తెలంగాణ రాష్ట్రం ఏర్పడటాన్ని భారత్–పాకిస్థాన్ విభజనతో పోల్చడం అత్యంత మూర్ఖత్వమని, ఇలాంటి అహంకారపూరిత, తెలంగాణ వ్యతిరేక వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.బీజేపీ నాయకులు పదేపదే తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, అమరవీరుల త్యాగాలను అవమానించడం అలవాటుగా మార్చుకున్నారని ఆయన మండిపడ్డారు. స్వయంగా ప్రధానమంత్రి మోడీ నుంచి మొదలుకొని ఈరోజు పార్లమెంట్ సభ్యుడు తేజస్వి సూర్య వరకు ప్రతి ఒక్కరూ తెలంగాణ వ్యతిరేకతను పదేపదే చాటుకుంటున్నారన్నారు. తెలంగాణ ఏర్పాటుపైన పదే పదే విషం కక్కుతూ... బీజేపీ చేస్తున్న వ్యాఖ్యలను తెలంగాణ సమాజం గుర్తు పెట్టుకుంటుందన్నారు.తెలంగాణ రాష్ట్రం అనేది ఎవరి దయాదాక్షిణ్యాల వల్లనో, ఎవరి భిక్ష వల్లనో ఏర్పడింది కాదని కేటీఆర్ స్పష్టం చేశారు.దశాబ్దాల పాటు సాగిన సుదీర్ఘ పోరాటం, వేలాది మంది యువకుల బలిదానాల ఫలితంగా ఈ గడ్డ విముక్తి పొందిందని ఆయన గుర్తు చేశారు. అస్తిత్వం కోసం ప్రజలు చేసిన ప్రజాస్వామ్యబద్ధమైన పోరాటాన్ని దేశ విభజన లాంటి విషాదకర సంఘటనలతో పోల్చడం ద్వారా బీజేపీ తన కుసంస్కారాన్ని బయటపెట్టుకుందని విమర్శించారు. తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదని ఆయన హెచ్చరించారు.పార్లమెంటు సాక్షిగా తోటి ఎంపీ తెలంగాణపై విషం చిమ్ముతున్నా, అక్కడే ఉన్న ఎనిమిది మంది తెలంగాణ బీజేపీ ఎంపీలు మౌనంగా ఉండటం అత్యంత సిగ్గుచేటని కేటీఆర్ దుయ్యబట్టారు. కనీసం తెలంగాణ నుంచి ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ ఎంపీలు సైతం బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలను ఖండించకుండా మౌనంగా ఉండడం దారుణం అన్నారు. తెలంగాణను కించపరిచిన తేజస్వి సూర్య తక్షణమే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి

**నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య**

**ఏప్రిల్ 20 నుంచి ప్రారంభం కానున్న తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షలు**



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలిపారు. నిజామాబాద్ లోని అన్ని డివిజన్ ల పరిధిలో టీఓఎస్ఎస్ పదో తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్ పరీక్షలను ఏప్రిల్ 20 నుండి 27 వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్షలు జరిగే రోజుల్లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 02:30 నుండి సాయంత్రం 5:30 వరకు జిల్లాలోని మొత్తం 27 పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ అమలులో ఉంటుందని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల చుట్టూ 100 మీటర్ల పరిధిలో ఇద్దరికి మించి గుంపులుగా చేరడం నిషేధమని తెలిపారు. పరీక్షల సమయంలో పరీక్ష కేంద్రాల సమీపంలోని ఇంటర్ నెట్ సెంటర్లు, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలను తప్పనిసరిగా మూసివేయాలని సంబంధిత యజమానులకు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, బ్లూటూత్ పరికరాలు, నిషేధిత వస్తువులు తీసుకురావడానికి అనుమతి ఉండదని స్పష్టం చేశారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్షలు రాసే విద్యార్థులందరూ ప్రశాంతంగా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి విజయవంతంగా ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షిస్తూ సీపీ విద్యార్థులకు “ ఆల్ ది బెస్ట్ ” తెలిపారు.